క్లుప్తంగా

కుమ్మరివీధిలో పశువైద్య శిబిరం



మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందు అందిస్తున్న సిబ్బంది

పెదబయలు: మండలంలోని గోమంగి సచివాలయం పరిధిలోని కుమ్మరివీధి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పశువైద్య శిబిరంలో 40 గొర్రెలు, 15 మేకలకు నట్టల నివారణ మందు అందజేసినట్టు సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ గన్నేరావు చెప్పారు. వేసవిలో జీవాల పెంపకంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పూర్తి ఆహారం లభించక జీవాలు వ్యాధుల బారిన పడతాయని, పశుశాలలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది బాలరాం, పాడి రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రైతు భరోసా

అడ్డతీగల: రైతు భరోసా పొందడానికి అర్హత ఉన్న రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎంపీడీవో కె.బాపన్నదొర తెలిపారు. ఈ మేరకు 2023 సంవత్సరానికి రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనట్టు తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకం, 1బి, ఆధార్ కార్డు, బ్యాంక్ పాసుపుస్తకం జెరాక్స్ తీసుకుని ఫోన్ నంబర్‌తో సహా వచ్చి సంబంధిత రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలన్నారు. గత సంవత్సరం లబ్ధిపొందిన రైతులకు కొత్తగా రిజిస్ట్రేషన్ అవసరం లేదన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తాగునీటి పథకం ప్రారంభం



ప్రారంభిస్తున్న ఎంపీపీ అనూషదేవి, నేతలు

చింతపల్లి: మండలంలోని బయలకించంగిలో జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన నీటి ట్యాంకును ఎంపీపీ అనూషదేవి శుక్రవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ తాగు నీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య తీరిందన్నారు. రక్షిత తాగు నీరు అందించడం ద్వారా వ్యాధులు నివారించవచ్చని ఆమె చెప్పారు. మండల పార్టీ అధ్యక్షుడు రవి, చౌడుపల్లి సర్పంచ్ లలిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి ఉత్సవ రాట



ఉత్సవ రాట వేస్తున్న భక్తులు, కమిటీ సభ్యులు

చింతపల్లి: మండల కేంద్రంలో ఈ నెల 17 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న ముత్యాలమ్మ జాతరకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరం చేశారు. అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉత్సవ రాట ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగు రోజుల పాటు వైభవంగా ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య, పి.వినాయకరావు, హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గిరి యువతకు ఉపాధి కల్పించాలి



మాట్లాడుతున్న జెన్‌కో ఉద్యోగ సాధన సమితి అధ్యక్షుడు గణేష్‌కుమార్

సీలేరు: సీలేరులో త్వరలో నిర్మించనున్న ప్రాజెక్టులో గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జెన్‌కో ఉద్యోగ సాధన కమిటి డిమాండ్ చేసింది. సీలేరులో జరిగిన కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు గణేష్‌కుమార్ మాట్లాడుతూ కొత్త ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగం, భూమి, ఇతర వసతులు కల్పించాలన్నారు. దారకొండ, దుప్పులవాడ, గుమ్మరేవుల గ్రామస్తులున్నారు.

జగనన్నతోనే పేదల అభ్యున్నతి సాధ్యం



మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, చిత్రంలో ఎంపీపీ రాజుబాబు, నాయకులు



బోదులూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న పార్టీ శ్రేణులు



వీఆర్ పురంలో సంక్షేమ పథకాల పత్రాలు పంపిణీ చేస్తున్న నేతలు



అరకులోయలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న కన్వీనర్లు, గృహసారథులు, నేతలు



నెల్లిపాకలో స్టిక్కర్లు, పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు

- జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ప్రారంభం
- ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

అరకులోయ రూరల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత టీడీపీ ప్రభుత్వం –నేడు వైఎస్సార్‌సీపీ పాలనలో వ్యత్యాసాన్ని వివరించారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఇళ్లకు కార్యక్రమం స్టిక్కర్లను అతికించారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని అమలుచేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి అండగా నిలివాలని కోరారు. మొదటిరోజు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పేదల అండగా ప్రభుత్వం

హుకుంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదల అభ్యున్నతి సాధ్యమని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. జగనన్నే మా భవిష్యతు... మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఎమ్మెల్యే పాల్గుణ శుక్రవారం పర్యటించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అన్ని వేళల తోడుగా ఉండాలన్న లక్ష్యంతో జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమం ప్రభుత్వం ప్రారంభించినట్టు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఎంపీపీ కూడా రాజుబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఎం.విశ్వేశ్వరరావు, పార్టీ గౌరవ అధ్యక్షుడు చినసత్యం, సర్పంచ్‌లు వెంకట పూర్ణిమ, శ్యాంసుందర్, కన్వీనర్లు భూషణ్, కోటిబాబు, నాయకులు రమేష్, అనిల్, సూరిబాబు, గోవింద్, మురళి తదితరులు పాల్గొన్నారు. గూడ పంచాయతీ గొచ్చరి గ్రామంలో జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు శామ్యేల్, కన్వీనర్ కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: చిన్నలబుడు,పెదలబుడు తదితర ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ పట్టాసి సంపత్‌కుమార్, కన్వీనర్లు ఆనంద్, కిరణ్, రంజిత్, సావిత్రి, బుద్ధు, లక్ష్మణ్‌కుమార్, డొంబు తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: పోతంగి పంచాయతీ బల్లుగుడ గ్రామంలో ఉప సర్పంచ్ జగ్గునాయుడు, కన్వీనర్లు తదితరులు పర్యటించి, సంక్షేమ పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

ముంచంగిపుట్టు: మండలంలోని బంగారుమెట్ట పంచాయతీ మెట్టబాధిపుట్టు, బంధబాధిపుట్టు గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ రత్న, ఎంపీటీసీ సభ్యురాలు కొండమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలకమ్మ, కన్వీనర్లు కొండలరావు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని జోగులపుట్టు, కె.కోడాపల్లి పంచాయతీల్లో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మత్స్యకొండంనాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు విజయకుమారి, సర్పంచ్ రాంబాబు, కన్వీనర్ కళ్యాణం, నాయకులు సూరిబాబు, రమణ పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: బెన్నవరం పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, మండల పార్టీ అధ్యక్షుడు రవి, కో–అప్షన్ సభ్యులు నాజర్‌వలీ పాల్గొన్నారు.

కొయ్యూరు: రత్నంపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, చింతపల్లి ఏఎంసీ చైర్‌పర్సన్ జె.రాజులమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు బాబులు మాట్లాడుతూ ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. నాడు చంద్రబాబు ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. వైస్ ఎంపీపీలు వెంకటరమణ, నూకాలు, కన్వీనర్ సుధాకర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, ప్రచార కార్యదర్శి బాబ్జి, ఎంపీటీసీలు అప్పారావు, మల్లేశ్వరి, సర్పంచ్‌లు చంద్రరావు, శేఖర్, అచ్చిరాజు, నాయకులు గంగాధర్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: రెడ్డిపేటలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు కాపారపు రూతూ, సర్పంచ్ మంగా బొజ్జయ్య, పెద్దగెద్దాడలో సర్పంచ్ ప్రసాద్, మాజీ ఎంపీపీ సత్యనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ కన్నబాబు, సింహాద్రి ,శివాజీ, బాబ్జి, మణి తదితరులున్నారు.

చింతూరు: ఎర్రంపేటలో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ రామలింగారెడ్డి, సచివాలయ కన్వీనర్ కృష్ణ, నేతలు సత్యనారాయణ, రాంప్రసాద్, విప్లవ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: నెల్లిపాకలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కాక కామేశ్వరి, ఎంపీటీసీలు అంజలి, బాలకృష్ణ, వెంకటరమణ, కన్వీనర్ ప్రశాంత్, మండల పార్టీ కన్వీనర్ వాసు, నేతలు వెంకటరామారావు, లక్ష్మణరావు, నాగేశ్వరావు,శివ తదితరులున్నారు.

వై.రామవరం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, మాజీ ఎంపీటీసీ హేమామణి, మండల కన్వీనర్లు కనకరాజు, అప్పారావు, నాయకులు త్రిమూర్తులు, అబ్బాయిరెడ్డి, నారాయణరావు, రమేష్, బాబి,నూకరాజు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: చట్లవాడ పంచాయతీ పరిధిలోని బోదులూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యుడు బాలాజీ బాబు, వైస్ ఎంపీపీ రవికుమార్, కో–అప్షన్ సభ్యుడు ధర్మరాజు, సర్పంచ్ ప్రేమలత, కన్వీనర్లు సత్యనారాయణ రెడ్డి, గొర్లె అనిల్ ప్రసాద్ (బాబి) , నాయకులు గంగరాజు, లింగారెడ్డి, సుందర్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: వడ్డిగూడెం పంచాయతీ పరిధి వీఆర్ పురంలో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ల మండల ఇన్‌చార్జ్ బొడ్డు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.రాజుపేటలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యుడు బాలు, సర్పంచ్ నరసమ్మ, నాయకులు శ్రీనివాస్, గంగులు, సత్తిబాబు, గౌతమ్ , కన్వీనర్లు కాంతారావు, నాగేశ్వరరావు, రామకృష్ణ, శ్రీ.ధర్, రాము, చినరాజారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. చింతరేవులల్లిలో సచివాలయ కన్వీనర్లు జయరాజ్ ,ముత్యాలరావు, సొసైటీ అధ్యక్షుడు మురళి, సర్పంచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.



వై.రామవరంలో పర్యటిస్తున్న నాయకులు



చింతూరులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నేతలు



రెడ్డిపేటలో గ్రామస్తులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న నేతలు



బల్లుగుడలో ప్రచారం చేస్తున్న ఉప సర్పంచ్ జగ్గునాయుడు తదితరులు



మెట్టబాధిపుట్టులో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, నేతలు



గడుతూరులో అవగాహన కల్పిస్తున్న గృహసారథులు చంద్రప్రతి, మత్స్యకొండబాబు



సంక్షేమ పథకాలను వివరిస్తున్న చింతపల్లి ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య



రత్నంపేటలో పర్యటిస్తున్న కొయ్యూరు ఎంపీపీ రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు నూకరాజు

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



కొత్తభల్లుగుడలో శిలువ యాత్రలో క్రైస్తవులు



డుంబ్రిగుడ చర్చిలో ప్రార్థన చేస్తున్న పాస్టర్ మానసయ్య



యూసీఐఎమ్ చర్చిలో ప్రార్థనలో క్రైస్తవులు



రాజేంద్రపాలెం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

అరకులోయ రూరల్: జిల్లాలో భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. గుడ్ ఫ్రైడే ప్రాధాన్యతను పాస్టర్లు వివరించారు. క్రీస్తు సువార్తను, బైబిల్ సూక్తులను పఠించారు. క్రీస్తు మార్గం అనుసరణీయమని ఉద్బోధించారు. పలు ప్రాంతాల్లో శిలువ యాత్ర నిర్వహించారు. అరకులోయలోని కొత్తభల్లుగూడ క్రైస్తవ చర్చిలో హార్ట్ ఆఫ్ జీసస్ క్రైస్ట్ మినిస్ట్రీస్ ఎండ్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు మాణిక్యం, బెంజిపూర్ తదితర ప్రాంతాల్లోని చర్చిల్లో ప్రార్థనలు జరిగాయి. సంఘస్తురాలు జ్ఞానమ్మ, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: డుంబ్రిగుడ, భల్లుగుడ, కోసంగి , గుంటసీమ, కించుమండ తదితర గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలోని యూసీఐఎం చర్చితో పాటు సెయింటాన్స్ పాఠశాలలో ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ ప్రసాద్‌బాబు, కరెస్పాండెంట్ సిస్టర్ డైనా, ప్రిన్సిపాల్ రేనూ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని రాజేంద్రపాలెం, కొయ్యూరు, శరభన్నపాలెం, రావణాపల్లి, పెదమాకవరం, మంప, కాకరపాడుతో పాటు అనేక చోట్ల చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు.

ఎటపాక: మండలంలోని గౌరిదేవిపేట, నెల్లిపాక, లక్ష్మీపురం, కృష్ణవరం తదితర గ్రామాల్లోని చర్చిల్లో ప్రార్థనలు చేశారు. బాసవాగు నుంచి లక్ష్మీపురం వరకు శిలువ యాత్ర నిర్వహించారు.

వై.రామవరం: స్థానిక లూథరన్ ప్యారీస్ చర్చిలో సంగ పెద్ద నక్కానహాం పర్యవేక్షణలో పాస్టర్ గాబ్రియేల్, రింగురోడ్డులోని లెమన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ (ఎల్‌ఈఎఫ్) చర్చిలో పాస్టర్ బొంకు జార్జి కుటుంబరావు, చవి టిడిబ్బలులో షీలా గీతాంజలి, మణికుమార్, చిన్నబ్బులు, వెదురునగరం చర్చిల్లో పాస్టర్ విక్టర్‌బాబుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.



ఎల్‌ఈఎఫ్ చర్చిలో ప్రార్థన చేస్తున్న పాస్టర్ జార్జి కుటుంబరావు



బాసవాగులో శిలువ యాత్ర నిర్వహిస్తున్న క్రైస్తవులు

అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటాం



బాధితులను ఓదారుస్తున్న నేతలు, ఎంపీపీ రమేష్, జెడ్పీటీసీ తదితరులు

కొయ్యూరు: పెదమాకవరం పంచాయతీ గానుగుల గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు పూరిళ్లు దగ్ధమైన ఘటనలో సర్వం కోల్పోయిన బాధితులు దుచ్చరి సింగారమ్మ, బంగారమ్మ, సరస్వతి కుటుంబాలను ఎంపీపీ రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు నూకరాజు, చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జె.రాజులమ్మ తదితరులు పరామర్శించారు. బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాధితులకు రూ.10వేలు ఆర్థిక సాయమందించారు. వారు మాట్లాడుతూ కలెక్టర్ సుమిత్‌కుమార్ ఒక్కో బాధిత కుటుంబానికి రూ.25 వేల చొప్పన మంజూరు చేశారన్నారు. వైస్ ఎంపీపీలు వెంకటరమణ, నూకాలు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, ఎంపీటీసీ సభ్యులు మల్లేశ్వరి, అప్పారావు, సర్పంచ్‌లు నూకాలమ్మ, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు

తాగునీటి సమస్య పరిష్కరించరూ..



అడ్వంచర్‌పార్క్ వద్ద పైపులైన్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

అనంతగిరి: మండల కేంద్రంలోని అనంతగిరితో పాటుగా నాలుగు గ్రామాలను కలుపుకుంటూ ఆరేళ్ల క్రితం ప్రపంచ బ్యాంకు నిధులు సుమారు రెండు కోట్లతో నిర్మించిన మంచినీటి గ్రావిటీ పథకం పాడైంది. గత రెండు వారాలుగా తాగునీటి మండల వాసులతో పాటు నాలుగు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఊటలు, గెడ్డలను ఆశ్రయించి, రోగాలపాలవుతున్నామని, గిరిజనులు వాపోతున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ జయరాం రాత్రింబవళ్లు సిబ్బందితో మరమ్మతు పనులు చేపడుతున్నప్పటికి ఫలితం లేకుండాపోయింది. డ్యాం నుంచి ఫిల్టర్ ట్యాంకు వరకు పైపులైన్ నుంచి నీరు వస్తునప్పటికి అక్కడ నుంచి మెయిన్ ట్యాంకు వద్దకు పైపులైన్ నుంచి నీరు వెళ్లడం లేదు. లీకులతో నీరు వృథాగా పోతోంది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నప్పటికి అరకొర కారణంగా మండలవాసులు ఇబ్బందులు తప్పడం లేదు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నూతన పైపులైన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, మండలవాసులు తాగునీటి కష్టాలను తీర్చాలని గిరిజనులు విన్నవించుకుంటున్నారు.

అందని సిగ్నల్స్.. తప్పని అవస్థలు



నిరుపయోగంగా ఉన్న జియో టవర్

అనంతగిరి: మండలంలోని కొండిబ పంచాయతీ తైడ గ్రామ సమీపంలోని అరకు–విశాఖ ప్రధాన రహదారి అనుకుని ఏడాదిన్నార క్రితం జియో టవర్‌ను నిర్మించారు. విద్యుత్ సరఫరా ఇవ్వాల్సి ఉంది. అయితే రిజర్వు ఫారెస్ట్ భూమిలో టవర్ నిర్మాణం చేపట్టడంతో అటవీశాఖ అధికారులు టవర్ నిర్మాణం చేపట్టిన వారిపై కేసు నమోదు చేశారు. దీనిపై నేటికి స్పష్టత లేకపోవడంతో టవర్ ఉన్న నిర్మించిన సిగ్నల్స్ ఇవ్వకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏడాదిన్నార గడుస్తున్నప్పటికి నేటికి సిగ్నల్స్ ఇవ్వలేదని, దీనిపై అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

పనస అధరహో



హరితరిస్టార్ట్స్ వద్ద చెట్టుకు విరగ్గాసిన పనస

అనంతగిరి: మండల కేంద్రంలోగల హరిత రిసార్ట్స్ వద్ద ఓ చిన్న పనస చెట్టు చెట్టంతా పనసపళ్లతో చూపరులను ఆకట్టుకుంటుంది. చేతికే అందే ఎత్తులో పనస పళ్లు విరగ్గాసి ఉండడంతో పలువురు పర్యాటకులు ఆసక్తిగా చూస్తున్నారు. ఏజెన్సీలోని ఈ ఏడాది పనస దిగుబడి బాగుండడంతో రైతులు ఆనందపడుతున్నారు. మే మొదటివారం నుంచి పనస పళ్ల సీజన్ ప్రారంభం అవుతుంది. జూన్, జూలై వరకు సీజన్ ఉంటుందని రైతులు చెబుతున్నారు.

రేపు కంటి వైద్య శిబిరం

రంపచోడవరం: మండల కేంద్రంలోని సిరిగిందలపాడులోని రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల ఆవరణలో ఆదివారం పరమాహంస యోగానంద నేత్రాలయ (వేమగిరి)ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్ట రామకృష్ణ మిషన్ కార్యదర్శి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు. శిబిరంలో కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందజేయనున్నట్టు స్వామీజీ తెలిపారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సల నిమిత్తం పరమ హంస యోగానంద నేత్రలయానికి తరలించనున్నట్టు పేర్కొన్నారు. కంటి ఆపరేషన్ల నిమిత్తం వచ్చు వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు , తెల్ల రేషన్ కార్డు తీసుకుని రావాలన్నారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సదరం స్లాట్ బుకింగ్ 10 నుంచి ప్రారంభం

అడ్డతీగల: ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగులకు ధ్రువీకరణ పత్రాలు జారీకి సదరం స్లాట్ బుకింగ్ ఏప్రిల్ 10 ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమవుతుందని ఎంపీడీవో కె.బాపన్నదొర తెలిపారు. గ్రామ సచివాలయాలు, మీ–సేవా కేంద్రాల వద్ద శ్లాట్ బుకింగ్ చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోనూ సదరం ధ్రువీకరణ పత్రం పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. దివ్యాంగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని బుకింగ్ చేయించుకుని అందులో సూచించే ఆస్పత్రులకు వెళ్లి తగిన పరిశీలన చేయించుకుని ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చని ఎంపీడీఓ బాపన్నదొర అన్నారు.